# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 419 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,బుధవారం.23.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# సమస్య మీది - పరిష్కారం మాది!

## నివాస్ న్యూస్ కొత్త శీర్షికతో ప్రజల పక్షాన లఘుసేనగా..!

సమాజంలో ఎన్నో సమస్యలు ఎదురవుతున్నా... వాటిని వినేందుకు, పరిష్కరించేందుకు నిశ్చయబద్ధంగా నిలిచే మీడియా అవసరం అన్నది అక్షరసత్యం. ఇదే దిశగా, ప్రజల బాధలు అధికారుల ముంగిటికి చేర్చే లక్ష్యంతో నివాస్ న్యూస్ ఒక కొత్త శీర్షికను ప్రారంభించబోతుంది "సమస్య మీది - పరిష్కారం మాది!"

ప్రతి సామాన్యుడి సమస్యకు న్యాయం జరిగే వరకు శబ్దించేది - నివాస్ న్యూస్.

ఎవరికైనా వాస్తవికమైన సమస్య ఉందా? ఆదాయం, భూములు, విద్య, వైద్యం, ప్రభుత్వ సేవలు లేదా అవినీతి సమస్యలు ఏవైనా కావచ్చు. మీరు మీ సమస్యకు సంబంధించిన సమగ్ర ఆధారాలు, ఫోటోలు, డాక్యుమెంట్లు మా వాట్సాప్ న్యూస్ డెస్క్ నెంబర్ కు పంపితే చాలు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవాలను విశ్లేషించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం మా బాధ్యతగా భావిస్తున్నాం.

మేము చర్చించేది కేవలం వార్తల కోసమే కాదు - పరిష్కారాల కోసం.

మా కలం ఆయుధంగా మీ సమస్యలపై రిపోర్ట్ చేస్తూ !

సమాజం కోసం మార్గాలు చూపిస్తూ ప్రజానికానికి గొంతుకగా నిలబడుతుంది నివాస్ న్యూస్.

మీ సమస్యకు ఓ పరిష్కారం కనిపించే దాకా మేము వెనక్కి తగ్గం.


మీ సమస్యలను పంపండి ఈ నెంబర్ కి:

నివాస్ న్యూస్ వాట్సాప్ డెస్క్ నెంబర్: 091 97058 52875

న్యాయం ఆలస్యమైనా ఖచ్చితంగా జరుగుతుంది, మీరు ముందడుగు వేయండి మేము వెన్నంటి ఉంటాం!

## రిజర్వేషన్ల చుట్టూ రాజకీయం..ఏం జరుగుతుందో?

### స్థానిక సంస్థల ఎన్నికలు బిసిలకు 42%



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 22

రిజర్వేషన్లు కల్పించే అంశం చుట్టూ తిరుగుతున్నాయి. దీనిపై ప్రధాని మోదీని కలిసి సీఎం రేవంత్ కేంద్రాన్ని ఒప్పిస్తారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. గవర్నర్ వద్ద ఆర్డినెన్స్ పెండింగ్లో ఉందని గుర్తుచేస్తున్నారు. బిసి రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో చేర్చడం కుదరదని బిజెపి నేతలు అంటున్నారు. బి ఆర్ ఎస్. నేతలేమో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలంటున్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. రేజర్వేషన్లు బరాబర్ అధికారికంగా అమలు చేస్తామని అన్నారు.

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 22

రిజర్వేషన్లు పెంచుతూ 9వ షెడ్యూల్ లో చేర్చడం అసాధ్యమని అన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మరోసారి తన నిజస్వరూపం బయటపెట్టాడని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమేనని. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో జరిగిందని అన్నారు. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు రాజీనామా చేస్తే ..ఎందుకు రిజర్వేషన్లు అమలు కావో చూద్దామని అన్నారు మంత్రి పొన్నం. రాష్ట్రాల దగ్గర ప్రామాణికమైన సమాచారం ఉంటే, ఎంపెరికల్ డేటా ఉంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు లో ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పారని అన్నారు. అందుకే లిరాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి కేబినెట్ ఆమోదం శాసన సభ ఆమోదం , గవర్నర్ ఆమోదంతో ఢిల్లీలో ఉందని అన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని రిజర్వేషన్లు అధికారికంగా అమలు చేస్తామని అన్నారు. అనాడు మండల కమిషన్ తీసుకొస్తే కమండల్ అన్నది మీరేనని... మళ్ళీ మీ వక్ర బుద్ధిని, బీసీల పట్ల కుట్రను బయటపెట్టారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పై ఫైర్ అయ్యారు పొన్నం. తెలంగాణలోని అన్ని బీసీ వర్గాలు, కుల సంఘాలు బీజేపీ




నిజస్వరూపాన్ని గమనించి రిజర్వేషన్లు ప్రక్రియను కాపాడుకునే దానిలో ముందుండాలని కోరుతున్నానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా 9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిందేనని డిమాండ్ చేశారు. గతంలో జనహిత అభియాన్ కేసులో ఈ డబ్ల్యూ ఎస్ సందర్భంగా స్పష్టంగా చెప్పిందని... ఈ డబ్ల్యూ ఎస్ ఇచ్చినప్పుడు 50 శాతం రిజర్వేషన్ల స్లాబ్ ఎత్తివేశారని అన్నారు. సామాజిక న్యాయంతో కాంగ్రెస్ తోనే సాధ్యమని.సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు పొన్నం. మా ముఖ్యమంత్రి రెడ్డి అయితేఎస్సీ ఉప ముఖ్యమంత్రి, మా పీసీసీ అధ్యక్షుడు బీసీ ఉన్నారని అన్నారు. మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరిస్తున్నాననిలి అన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.






## అచ్యుతానందన్ మృతికి సంతాపం తెలిపిన మోదీ



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 22

కేరళ మాజీ సీఎం వీఎస్ అచ్యుతానందన్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన తన జీవితాన్ని ప్రజాసేవకు, కేరళ అభివృద్ధికి అంకితం చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వీఎస్‌తో జరిగిన సంభాషణలు తనకు ఇప్పటికీ గుర్తున్నాయని, వీఎస్‌తో కలిసి ఉన్న ఒక ఫొటోను ప్రధాని 'ఎక్స్'లో షేర్ చేశారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పార్లమెంటు తొలిరోజే ఉద్రిక్తత ప్రతిపక్షాల నిరసనలతో నేటికి వాయిదా

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 22

న్యూఢిల్లీ వర్షాకాల పార్లమెంటు సమావేశాలు తొలిరోజే గందరగోళంగా సాగాయి. 'ఆపరేషన్ సిందూర్', ఎయిరిండియా విమాన ప్రమాదం అంశాలపై ప్రతిపక్షాలు ప్రధానమంత్రి మోదీ స్పందించాలని డిమాండ్ చేశాయి. కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఎస్పీ, వామపక్ష పార్టీలు, ఎన్‌సిపి తదితర ఇండియా బ్లాక్ ఎంపీలు ప్రధాని మాట్లాడాల్సిందేనని స్పీకర్ ఒం బిర్లా వద్ద పట్టు పట్టారు. ఉదయం ప్రారంభమైన లోక్‌సభ మధ్యాహ్నం 2 వరకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా ప్రతిపక్షాల నిరసన కొనసాగడంతో మళ్లీ సాయంత్రం 4 గంటలకు వాయిదా పడింది. చివరకు సభ మంగళవారానికి వాయిదా వేసారు.

రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ ప్రభుత్వం ఏ అంశమైనా చర్చించడానికి సిద్ధమని చెప్పారు. పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ మధ్యాహ్నం బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ సభలో నిరసనలు సరికాదని వ్యాఖ్యానించారు.

కానీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. రాహుల్ గాంధీ మాట్లాడుతూ - ప్రధాన ప్రతిపక్ష నేతనైనా మాట్లాడనివ్వకపోవడం ప్రభుత్వ నిరంకుశతకు నిదర్శనమన్నారు. ప్రియాంక గాంధీ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు.

రాజ్యసభలోనూ తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే 'ఆపరేషన్ సిందూర్', పహల్గాం ఉగ్రదాడి అంశాలను లేవనెత్తుతూ, దాడి నేపథ్యంతోపాటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని వివరణ




ఇవ్వాలని డిమాండ్ చేశారు. జేపీ నడ్డా మాట్లాడుతూ - ఈ తరహా సాహసోపేత ఆపరేషన్ స్వాతంత్ర్యానంతరం ఎప్పుడూ జరగలేదని అన్నారు. అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన ప్రక్రియ ప్రారంభం

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై భారీగా నోట్లకట్టల కేసులో అభిశంసన తీర్మానం పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రెండు సభలలో 200 మంది ఎంపీలు సంతకాలు చేశారు. ఈ అభిశంసన తీర్మానానికి బీజేపీ, కాంగ్రెస్, జెడ్యూఎస్, సిపిఎం, ఎన్‌సిపి సహా పలు పార్టీల ఎంపీలు మద్దతు తెలిపారు. లోక్‌సభ స్పీకర్ ఒం బిర్లాకు ఈ తీర్మానం అందజేశారు. రాజ్యసభలోనూ 50 మంది సభ్యులు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్‌ను వర్మను తొలగించాలని కోరారు.

## బంగ్లాదేశ్‌లో విమాన ప్రమాదం సాయం చేసేందుకు సిద్ధం ప్రధాని మోదీ



డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 22

బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత్ అండగా ఉంటుందని, అన్నివిధాలా ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. "ప్రమాద వార్త తెలిసి షాక్‌కు గురయ్యా. మృతుల్లో చాలా మంది యువ విద్యార్థులు ఉన్నారు. చాలా బాధ అనిపించింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని మోదీ రాసుకొచ్చారు.

## హిందూయేతర ఉద్యోగులపై నిఘా

తిరుపతి :నివాస్ న్యూస్ ప్రతినిధి హిందూయేతర ఉద్యోగులపై నిఘా పెట్టామని, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. హిందూయేతర ఉద్యోగులపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ధర్మకర్తల మండలి సమావేశం మంగళవారం జరిగింది. 45 అంశాలపై చర్చించారు. ఆ అంశాలను ఇఒతో కలిసి మీడియాకు చైర్మన్ వెల్లడించారు. తిరుమలలో అన్ని విభాగాలూ ఒకేచోట కేంద్రీకృతమయ్యేలా నూతన పరిపాలనా భవన నిర్మాణానికి పాలకమండలి ఆమోదం తెలిపిందని, వైకుంఠం క్యూకాంప్లెక్స్ -3 నిర్మాణానికి కమిటీ ఏర్పాటు అయ్యిందని చెప్పారు.

# సంగారెడ్డి లో పాస్ పోర్ట్ సేవాకేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

-కూణ వేణు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

-సంపూర్ణ మద్దతు తెలిపిన నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్





పటాన్ చేరు: జూలై 22 (నివాస్ న్యూస్ ప్రతినిధి) యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కూణ వేణుగోపాల కృష్ణ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పాస్ పోర్టు సేవాకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. మెట్టుశ్రీధర్ మాట్లాడుతూ విద్య వైద్యం ఉపాధి కోసం అనేకమంది విద్యార్థులు ప్రజలు విదేశాలకు వెళ్తుంటారని వారి సౌకర్యార్థం పాస్ పోర్ట్ సేవాకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. జహిరాబాద్ లో ఏర్పాటుకు కేంద్రం అనుమతించినా ఎటువంటి కార్యకలాపాలు జరగడం లేదని ప్రజలు పాస్ పోర్ట్ కోసం మెదక్ సిద్దిపేట్ హైదరాబాద్ వెళ్ళాల్సి వస్తుందని ఎన్నోఏళ్ళుగా జిల్లాకేంద్రంగా ఉన్న సంగారెడ్డి కి పాస్ పోర్టు కార్యాలయం లేకపోవడం భాదాకరమని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్రానికి అధిక ఆదాయం అందిస్తున్న జిల్లాల్లో సంగారెడ్డి నాల్గవస్థానంలో ఉన్నా అభివృద్ధి నిధుల కేటాయింపు విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తారతమ్యం చూపిస్తున్నాయనీ మెట్రోరైలును కూడా సంగారెడ్డి వరకు విస్తరించాల్సిన ఆవశ్యకతను మెట్టుశ్రీధర్ గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దశరథ్ అన్వర్ సతీష్ గౌడ్ బస్వరాజ్ దశరథ్ రాజ్ బంటి రాహుల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గోదావరి నదిలో తెలంగాణ నీటి వాటాను కాపాడుకుందాం

బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణమును అడ్డుకుంటాం.

మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్వీ అధ్యక్షుడు గుగులోతు రవినాయక్.



కురవి జూలై 22(నివాస్ న్యూస్): గోదావరి నదిలో తెలంగాణ వాటాను కాపాడుకుందామని బిఆర్ఎస్వి డోర్నకల్ జిల్లా అధ్యక్షుడు గుగులోతు రవినాయక్ అన్నారు. డోర్నకల్ నియోజకవర్గములోని కురవి మండలంలోని మోడల్,కస్తూర్బా జూనియర్ కాలేజ్ లలో బిఆర్ఎస్విడోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి బండి దీపక్ ఆధ్వర్యంలో బనకచర్ల ప్రాజెక్టు,ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి దోపిడీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు గుగులోతు రవినాయక్ మాట్లాడుతూ కెసిఆర్ సారథ్యంలో నీళ్లు,నిధులు,నియామకాలే ఎజెండాగా తెలంగాణ ఉద్యమం జరిగిందని,రాష్ట్రం సహకారమైన తర్వాత కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రాంతం పచ్చని మణిహారంగా తయారైందని,ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గోదావరి నది నుండి 200 టీఎంసీలను అక్రమంగా తరలించే కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇంతపెద్ద కుట్ర జరుగుతున్న దద్దమ్మ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్రలను తిప్పికొట్టకుండా వారి అడుగులకు మడుగులు వత్తుతు కుట్రకోణానికిసహకరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంలో తెలంగాణ విద్యార్థి లోకం ఏకమై గోదావరి నది నుండి బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దోపిడీ చేసే 200 టీఎంసీల నీళ్లను కాపాడుకోవాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. గోదావరి,కృష్ణ నదుల యాజమాన్య బోర్డులు,కేంద్ర జల సంఘం అనుమతుల్లేకుండా అపెక్స్ కౌన్సిల్లో చర్చలు జరగకుండా ప్రాజెక్ట్ నిర్మించరదని,కానీ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇవేవి లెక్కచేయకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభన చట్టాన్ని తుంగలో తొక్కుతూ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడని అన్నారు.ఈ క్రమంలో తెలంగాణ విద్యార్థి.సమాజం మేల్కొని బనకచర్ల ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు నూకల అనిల్,చిన్నగూడూరు మండల నాయకులు బాదావత్ సురేష్,కురవి మండల నాయకులు జక్కుల సందీప్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణ నిత్య పోరాట స్ఫూర్తి దాశరథి

తెలుగు ఉపన్యాసకులు,సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్...



నివాస్ న్యూస్ ప్రతినిధినారాయణ పేట జిల్లా పీడన ఎక్కడుంటుందో అక్కడ దాశరథి పోరాట స్ఫూర్తి ఉంటుందని అందుకనే ఆయన వ్యక్తిత్వం,సాహిత్యం నిత్యం స్మరించుకుంటున్నామని తెలుగు ఉపన్యాసకులు,సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు.మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో మంగళవారం దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం పాలకుల చేతిలో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ,స్వాతంత్రాలు కోల్పోయి జీవచ్ఛావులుగా బతుకుతున్న పరిస్థితుల్లో ఒక ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తూ,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలం,గళంతో యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని చైతన్య పరిచిన యోధుడు దాశరథి కృష్ణమాచార్యులు అని తెలిపారు.నిజాం రాజు జన్మ జన్మల బూజు అని నిజాం అధికారాన్ని ధిక్కరించి రుద్రవీణ మీటి అగ్ని ధారణ కురిపించి నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్ని ధారాలుగా మలచి పద్యాన్నే పదునైన ఆయుధంగా చేసుకుని "నిగ్గదీసి"అడుగు అంటూ తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి ఇవ్వడమే కాకుండా తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించి,జైలు శిక్షణనుభవించి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప కవి,సాహితివేత్త దాశరథి అని కొనియాడారు.దాశరథి మహాకవి,కథకుడు,నాటక రచయిత, అనువాదకుడు,వ్యాసకర్త చలనచిత్ర,స్వీయ చరిత్రకారుడని బాల సాహిత్య వేత్త,నిర్మాత,మహా వక్త,విమర్శకుడని వివిధ ప్రక్రియలో 30 దాకా గ్రంథాలు రచించాడని పేర్కొన్నారు.నేటి తరం యువత,విద్యార్థి లోకం మహాకవుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కృష్ణ మండల ఎంపీడీఓ జానయ్య కు వీడ్కోలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.కృష్ణ మండల ఎంపీడీఓ జానయ్య ఇటీవల బదిలీ లో భాగంగా కృష్ణ మండలం నుంచి తమ సొంత జిల్లా సూర్యాపేట కు బదిలీ కావడం తో కృష్ణ ఎంపీడీఓ కార్యాలయంలో నూతన ఎంపీడీఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ మాట్లాడుతూ జానయ్య మన మండల అభివృద్ధి కి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని , ప్రభుత్వం నుంచి వచ్చిన పథకాలు సక్రమంగా ప్రజలకు చేరే విధంగా కృషి చేశారని అన్నారు , ఇక్కడనుంచి వెళ్లి మీరు మీ కొత్త ప్రయాణంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతున్నాను అని అన్నారు. అనంతరం వీడ్కోలుగా వారిని సన్మానించి అలాగే నూతన ఎంపీడీఓ విజయలక్ష్మి ని శాలువాతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు విజయప్ప గౌడ , పల్లె సురేష్ , సంతోష్ పాటిల్ , షేకప్ప గౌడ , నాగప్ప మాజీ ఎంపీటీసీ , పంచాయత్ కార్యదర్శులు , ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది , మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# జూలై 29న నూతన రేషన్ కార్డుల పంపిణీ

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు

-ఇక నిరంతరంగా నూతన రేషన్ కార్డుల జారి



పటాన్ చేరు: జూలై 22 (నివాస్ న్యూస్ ప్రతినిధి) అర్హులైన లబ్ధిదారులందరికీ ఆహార భద్రత అందించాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు అందిస్తుందని.. ఈ నెల 29వ తేదీన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డు లబ్ధిదారులకు జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో రేషన్ కార్డు ప్రొసీడింగ్ పత్రాలను అందజేయబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాల తహసిల్దారులతో నూతన రేషన్ కార్డుల పంపిణీ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్పూర్, పటాన్చెరు, రామచంద్రపురం రెవెన్యూ మండలాల పరిధిలో నూతన రేషన్ కార్డుల కోసం 9414 దరఖాస్తులు రాగా.. అర్హులైన 2096 దరఖాస్తులు ఆమోదించి.. నూతన రేషన్ కార్డులు పంపిణీకి సిద్ధం చేశామని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా 74,214 రేషన్ కార్డులు వినియోగంలో ఉన్నాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. అర్హులైన ప్రతి ఒక్కరూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఈనెల 29వ తేదీన చేపట్టనున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సంబంధించి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా మండలాల తహసిల్దారులు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాములు గౌడ్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ట్రైబల్ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ కు గిరిజన సమస్యలు వివరిస్తున్న వి హాథిరామ్ నాయక్




నివాస్ న్యూస్ మహబూబా బాద్

జాతీయ ట్రైబల్ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ క్యాంప్ కార్యాలయం నందు గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి హాథిరామ్ నాయక్ , టీమ్. భద్రాద్రి జిల్లాలో లోని కొందరు గిరిజన రైతులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఏజెన్సీ ప్రాంతాల్లో 5వ షెడ్యూల్డ్ ఏరియాలో నివసిస్తున్న గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు స్థానిక గిరిజనులకు కల్పించాలని వారి దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో గణేష్ నాయక్ రవి రమేష్ సురేష్ నరేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

-లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్ చేరు: జూలై 22 (నివాస్ న్యూస్ ప్రతినిధి) నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం లకడారం గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం ఒక లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెహమాన్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీరోలు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సంతోష్




సీరోల్ జూలై 22(నివాస్ న్యూస్)మండల పోలీస్ స్టేషన్ లో ప్రస్తుత నిధులు నిర్వహిస్తున్న ఎస్ ఐ సిహెచ్ నాగేష్ బదిలీ పై ట్రాన్స్ఫర్ కావడంతో మరిపెడ పోలీస్ స్టేషన్ సెకండ్ ఎస్ఐ గా నిధులు నిర్వహించి బదిలీ పై వచ్చిన నూతన సీరోల్ ఎస్సైగా సంతోష్ మంగళవారం రోజున బాధ్యతలను స్వీకరించారు. వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

# పిటిషన్‌ను ఉపసంహరించుకున్న వైవి సుబ్బారెడ్డి

న్యూఢిల్లీ బ్యూరో : తిరుమల కల్తీ నెయ్యి కేసు దర్యాప్తుపై దాఖలు చేసిన పిటిషన్‌ను వైసిపి ఎంపి వైవి సుబ్బారెడ్డి ఉపసంహరించుకున్నారు. కల్తీ నెయ్యి కేసులో తనను అక్రమంగా ఇరికించాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందంటూ ఆయన గతంలో సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌ను మంగళవారం సిజెఐ బిఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. కల్తీ నెయ్యి కేసుపై నియమించిన సిట్ దర్యాప్తును సుప్రీంకోర్టే పర్యవేక్షించాలని కూడా పిటిషన్‌లో కోరారు. అయితే విచారణ సందర్భంగా ఈ అంశంపై ఇతర న్యాయ మార్గాలను పరిశీలిస్తున్నామని, పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నామని సుబ్బారెడ్డి తరపున న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. దీంతో ధర్మాసనం అనుమతినిచ్చింది.

# త్వరలో ఉపరాష్ట్రపతి ఎన్నిక




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 22

జగదీప్ ధనఖడ్ రాజీనామా చేయడంతో రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే తదుపరి ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. కొత్తగా ఎన్నికయ్యే వ్యక్తి పూర్తి ఐదేళ్ల పదవీకాలం పాటు ఉంటారు. నిబంధనల ప్రకారం, ఉపరాష్ట్రపతి పదవీ కాలం పూర్తయితే 60 రోజుల్లోగా ఎన్నిక నిర్వహించాలి. ఈ పదవికి పోటీ చేయాలంటే కనీసం 20 మంది ఎంపీలు ప్రతిపాదన చేయాలి. ఈసారి ఎన్నికల్లో ఎన్ డి ఏ, ఐ ఇండియా కూటముల మధ్య గట్టిపోటీ ఉండనుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఈడీ తీరుపై సుప్రీం చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 22






రాజకీయ ప్రయోజనాల కోసం ఈడీని దుర్వినియోగం చేస్తున్నారు.. ఈడీ అధికారులు హద్దులు దాటి ప్రవర్తిస్తున్నారు సోమవారం రెండు కేసులు విచారణ జరుపుతూ ఈడీ పని తీరుపై సంచలన వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం రాజకీయ ప్రయోజనాల కోసం ఈడీ సంస్థను దుర్వినియోగం చేస్తున్నారని వ్యాఖ్యానించిన సుప్రీంకోర్టు ఈడీ అధికారులు అన్ని హద్దులు దాటేస్తున్నారని, రాజకీయ యుద్ధాలలో పావులుగా మరొద్దని అధికారులను హెచ్చరించిన సుప్రీంకోర్టు మీ గురించి ఇంతకంటే కఠినంగా మాట్లాడే పరిస్థితి తెచ్చుకోవద్దని ఈడీకి సూచించిన బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈడీకి అడ్డుకట్ట వేసేందుకు కొన్ని మార్గదర్శకాలు రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్న సుప్రీంకోర్టు మరోవైపు ఈడీపై మండిపడ్డ మద్రాస్ హైకోర్టు ప్రతీ నేరాన్ని విచారించడానికి ఈడీ సూపర్ పోలీస్ కాదు.. ప్రతీ నేర కార్యకలాపాలపై దాడి చేసేందుకు ఈడీ అధికారులు డ్రోన్లు కాదని మద్రాస్ హైకోర్టు ఆగ్రహం

# వ్యభిచార గృహాల కార్యకలాపాలపై తక్షణమే చర్యలు

అమరావతి : నివాస్ న్యూస్ ప్రతినిధి వ్యభిచార గృహాల కార్యకలాపాల నిలుపుదలకు తక్షణమే చర్యలు తీసుకోవాలని అత్యాచార వ్యతిరేక పోరాట ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఇందుకు సహకరిస్తున్న పోలీసులు, ఇతర వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. కాకినాడ జిల్లా పెద్దాపురంలో వ్యభిచార గృహం నడుపుతున్న భారతిని తక్షణమే అరెస్టు చేయాలని, ఆమె చేతిలో హింసకు గురైన శిరీషకు రక్షణ, పునరావాస చర్యలు చేపట్టాలని కోరింది. ఈ దారుణాలపై ప్రత్యేక విచారణ బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేసింది. భారతి చేతిలో వేధింపులకు గురైన బాధితురాలితో కలిసి విజయవాడ బందరు రోడ్డులోని బాలోత్సవ భవన్‌లో ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బాధిత మహిళలకు రక్షణ, పునరావాసం, నష్టపరిహారం, నివాస గృహాలు, ఉద్యోగం లేదా ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని ఈ సమావేశానికి హాజరైన మహిళా నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్దాపురంలో విద్యార్థినులు, నిరాశ్రయులు, పేద మహిళలను లొంగదీసుకుని దారుణాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విచ్చలవిడిగా మహిళల శరీరాలతో విచ్చలవిడిగా వ్యాపారం జరుగుతోందని, ఫైనాన్స్ వ్యాపారం కూడా కలగలసి ఈ వ్యవహారం నడుస్తోందని, ఇందుకు కొందరు స్థానిక పోలీస్ అధికారుల ప్రమేయంతో సహకరిస్తున్నట్లు విమర్శలొస్తున్నాయని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.

## జాతీయ చేనేత పురస్కారాలకు ఇద్దరు తెలంగాణ నేతన్నల ఎంపిక



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 22

చేనేత రంగంలో 2024 సంవత్సరానికి గాను ప్రతిభ కనబరిచిన వారికి కేంద్రం జాతీయ పురస్కారాలు ప్రకటించింది. ఈ ఏడాది మొత్తం 24 మందికి జాతీయ అవార్డులు వరించాయి. మొత్తం 24 అవార్డుల్లో 5 సంత్ కబీర్, 19 జాతీయ చేనేత అవార్డులున్నాయి. వీరిలో తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు చేనేతలు గూడ పవన్, గజం నర్మద ఎంపిక అయ్యారు. వీరికి ఆగస్టు 7న న్యూఢిల్లీలో రాష్ట్రపతి అవార్డులను ప్రదానం చేయనున్నారు. అయితే వీరిద్దరి స్వస్థలం యాదాద్రి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామం కావడం గమనార్హం. కాగా ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు కేంద్ర అవార్డుకు ఎంపికవడం పట్ల పుట్టపాక గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ చేనేత అవార్డులు–2024కు ఎంపికైన ఇరువురికి తెలంగాణ రాష్ట్రంలోని పలు చేనేత సంఘాలు, పద్మశాలి సంఘాల ప్రతినిధులు అభినందించారు.

## పంచాయతీ ఎన్నికలకు కొత్త ఓటర్ల జాబితా!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 22

తెలంగాణ : రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితాను కొత్తగా సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ నిర్ణయించింది. పంచాయతీలు, వార్డుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పూర్తిస్థాయి సమాచారంతో జాబితా తయారుచేయాలనే రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని వార్డుల వారీగా ఓటర్ల జాబితాను రూపొందించే అవకాశం ఉంది. ఇప్పటికే ఓటర్ల జాబితా సిద్ధమవగా.. పంచాయతీలు, వార్డుల సంఖ్య పెంచాలనే డిమాండ్లతో కొత్త ఓటర్ లిస్టు తయారు చేస్తున్నట్లు సమాచారం.

## రిజర్వేషన్ల ఆర్డినెన్స్పై నిపుణులతో గవర్నర్ చర్చ



హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 22

స్థానిక ఎన్నికల్లో బి సి లకు 42% రిజర్వేషన్ల ఆర్డినెన్స్పై గవర్నర్ జిష్ణుదేవ్ న్యాయ సలహా తీసుకుంటున్నారు. ప్రభుత్వ ఆర్డినెన్సు ఆమోదించాలని సి ఎం రేవంత్ ఇప్పటికే గవర్నరు కోరారు. ఈ నేపథ్యంలో గతంలో ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి రిజర్వేషన్లపై ఏం జరిగింది? ఆమోదిస్తే వచ్చే ఇబ్బందులు తదితర అంశాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ బిల్లు అమలుకై ప్రధానిని కలిసేందుకు సి ఎం ఢిల్లీకి కూడా వెళ్తారని సమాచారం.

## ఇంధన స్విచ్ వ్యవస్థల్లో సమస్యల్లేవు!




నివాస్ న్యూస్ ప్రతినిధి

ముంబయి : బోయింగ్ 787, బోయింగ్ 737 విమానాల్లో ఇంధన కంట్రోల్ స్విచ్ (ఎఫ్‌సిహెచ్)లకు సంబంధించిన లాకింగ్ వ్యవస్థను ముందు జాగ్రత్త చర్యగా సంపూర్ణంగా తనిఖీలు చేశామని, ఎక్కడా ఎలాంటి సమస్య కనిపించలేదని ఎయిర్ ఇండియా మంగళవారం పేర్కొంది. గత నెలలో అహ్మదాబాద్‌లో విమానం కూలిపోవడానికి ముందు ఇంధన స్విచ్‌లు ఆఫ్‌చేసి వున్నాయని ఆ విమాన ప్రమాదంపై ఇచ్చిన ప్రాథమిక నివేదిక పేర్కొన్న నేపథ్యంలో అన్ని బోయింగ్ విమానాల్లోనూ 21వ తేదీకల్లా తనిఖీలు పూర్తి చేయాలని గత వారం ఎయిర్ ఇండియాకు డిజిసిఎ ఆదేశాలు జారీ చేసింది.

## ఎమ్మెల్యే కె ఎస్ ఆర్ చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ



నివాస్ న్యూస్ కొత్తగూడెం

కొత్తగూడెం క్లబ్ లో రేషన్ కార్డుల పంపిణి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ నేపథ్యంలో సుజాతనగర్ మండల తాసిల్దార్, సివిల్ సప్లయ్ డిప్యూటీ తాసిల్దార్ చేతుల మీదుగా సర్వారం గ్రామ పంచాయతీ గోపతండ నివాసి మాలోత్ రమేష్ తన కుటుంబ రేషన్ కార్డు అందుకున్నారు. అర్హులు అందరికీ రేషన్ కార్డులు అందిస్తామని ఎమ్మార్వో తెలిపారు.

## నూతన త్రిశూలాలు అమర్చాలి వేములవాడ రాజన్న భక్తులు



వేములవాడ నివాస్ న్యూస్ జూలై 22

తెలంగాణ వేములవాడ పట్టణ శివారులోని నంది జంక్షన్ ఫౌంటెన్ చుట్టూ త్రిశూలాలు శోభాయ మానంగా, ప్రత్యేక ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. గుర్తుతెలియని వాహనం ఆ త్రిశూలాలను ధ్వంసం చేసినట్లు కనిపిస్తోంది. నంది ఫౌంటెన్ చుట్టూ ఉన్న త్రిశూలాలు కళావిహీనంగా ప్రశ్నిస్తున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు ధ్వంసమైన త్రిశూలాల స్థానంలో నూతన త్రిశూలాలు అమర్చాలని భక్తులు కోరుతున్నారు. అనునిత్యం ఆ ప్రాంతం వాహనాల రద్దీతో కనిపిస్తోంది.

## పంచాయతీ పెద్దల తీర్పు నచ్చక యువకుడి ఆత్మహత్య



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 22

పంచాయితీ చేయడానికి వెళ్లిన పెద్ద మనుషులపై కేసు నమోదైన ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోళ్లకల్లు గ్రామానికి చెందిన నాళ్లం మూర్తి (24)కి పొరుగువారైన సమ్మయ్య, రాజుతో కొన్నేళ్లుగా భూవివాదం ఉంది. ఈ వివాదాన్ని తీర్చడానికి గాను పంచాయతీ పెద్దలుగా మంగ్య, రాములు వెళ్లారు. వీరి తీర్పు నచ్చక మూర్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో వారిపై చేసిన ఫిర్యాదుతో వారిపై కేసు నమోదైంది.

## ఉప రాష్ట్రపతి ధన్‌ఖర్ రాజీనామా ఆమోదం



నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ బ్యూరో : ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా ఆమోదం పొందింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. జగదీప్ ధన్‌ఖర్ రాజీనామాకు మంగళవారం ఆమోదం తెలిపినట్లు రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వశాఖకు తెలిపింది. ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖర్ దేశానికి సేవలు అందించారన్నారు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. హరివంశ్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపింది. సోమవారం సాయంత్రం జగదీప్ ధన్‌ఖర్ ఉప రాష్ట్రపతిగా రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన రాష్ట్రపతిని కలవడం చర్చనీయాంశంగా మారింది. రాజ్యసభలో మంగళవారం ఉదయం హరివంశ్ సభకు అధ్యక్షత వహించారు. వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ కార్యకలాపాలు మొత్తం డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ చూసుకోనున్నారు.

## ప్రజాసేవ పట్ల అచ్యుతానందన్‌ది దృఢమైన నిబద్ధత చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 22

కేరళ మాజీ సీఎం వి.ఎస్. అచ్యుతానందన్ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ మేరకు ఇద్దరూ 'ఎక్స్' (మునుపటి ట్విట్టర్) వేదికగా పోస్టులు చేశారు. అచ్యుతానందన్ రాజకీయ జీవితానికి ఎనిమిది దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉందని, ఆయన ప్రజాసేవ పట్ల నిబద్ధత ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా", అని చంద్రబాబు, పవన్‌లు పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు ఎదుర్కోవడానికి సిద్ధం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 22



హైదరాబాద్‌బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు."కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం.రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించింది"అని భట్టి అన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా సీటు పొందిన విద్యార్థులకు కార్పొరేట్ స్కూల్లో జాయినింగ్ కు యాజమాన్యం గ్రీన్ సిగ్నల్,

### విద్యార్థులకు అండగా నిలిచిన తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. దామల సత్యనారాయణ.








నివాస్ న్యూస్ ప్రతినిధి

ఖమ్మం// తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో ఎస్సీ అభివృద్ధి శాఖ నుండి ప్రతి సంవత్సరం పేద దళిత ,గిరిజన విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకోవడానికి ప్రభుత్వం నుండి ఈ సంవత్సరం అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు చదువుకోవడానికి స్కూల్లో ఉండటానికి యజమాన్యం విద్యార్థులను స్కూల్ కు రానివ్వకుండా ఆపినారు ,ప్రభుత్వ బకాయిలు ఉన్నందువల్ల మేము చేర్చుకోలేము ,అని రానీయకుండా ఒక నెల నుండి విద్యార్థులను ముప్పు తిప్పలు పెడుతున్న సందర్భంలో ,తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,దామల సత్యనారాయణ ఈ అంశాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి ఈయొక్క పేద విద్యార్థులని ఆదుకొని వారికి నయ్యం చేయాలని కోరినారు ,విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు వారి యొక్క ఆవేదనను వ్యక్తం చేస్తే వెంటనే వారు యజమాన్యాలకు ఫోన్ చేసి రేపు తప్పకుండా వారిని జాయిన్ చేసుకోండి అని చెప్పి గట్టిగా చెప్పడం జరిగింది ,వారు కూడా హామీ ఇచ్చినారు ,ఈ విధంగా కృషి చేసి విద్యార్థుల పట్లా అంకితభావంతో పనిచేస్తూ పనిచేస్తున్న తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,దామల సత్యనారాయణ విద్యార్థులకు అండగా నిలబడి వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేసిన ఫలితమే ఈరోజు విద్యార్థులు

స్కూలు కు వెళ్లడానికి కారణం ,విద్యార్థులకి అండగా ఉంటానని భరోసా కల్పించారు ,ఫోన్లో యాజమాన్యంతో మాట్లాడి వెంటనే స్పందించి న డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణకు సంస్థ తరుపున కృతజ్ఞతలు తెలిపారు ,ఈ కార్యాక్రమం లో విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## మిగ్-21 యుద్ధ విమానాలకు గుడ్‌బై

నివాస్ న్యూస్ ప్రతినిధి



న్యూఢిల్లీ : భారత వైమానిక దళం కీలక నిర్ణయం తీసుకొంది. మిగ్–21 యుద్ధ విమానాలను ఈ ఏడాది సెప్టెంబరు నాటికి దశలవారీ ఫ్లీట్ నుంచి తొలగించనుంది. మిగ్–21 జెట్‌లను ప్రస్తుతం 23 స్క్వాడ్రాన్ నిర్వహిస్తోంది. వారిని పాంథర్స్‌గా పిలుస్తుంటారు. ప్రస్తుతం ఇవి రాజస్థాన్‌లోని నల్ ఎయిర్‌బేస్‌లో ఉన్నాయి. ఈ మిగ్–21 విమానాల స్థానంలో ఎల్‌సిఎ మార్క్–1ఎ విమానాలతో భర్తీ చేయనున్నట్లు ఎయిర్‌ఫోర్స్ అధికార వర్గాలు తెలిపాయి. మిగ్–21 భారత్ తొలి సూపర్‌సోనిక్ యుద్ధ విమానం. దీన్ని 1963లో భారత వైమానిక దళంలో ప్రవేశపెట్టారు.

ఈ విమానం 1960 నుంచి 70 సంవత్సరాల్లో సాంకేతికంగా అభివృద్ధి చేశారు. ప్రస్తుతం భారత వైమానిక దళం వద్ద మిగ్–21 అనేక మోడల్స్ ఉన్నాయి. 1965 ఇండో–పాక్ యుద్ధం, 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం, 1999 కార్గిల్ యుద్ధం, 2019లో బాలాకోట్ వైమానిక దాడుల్లో మిగ్–21 యుద్ధ విమానాలు కీలకపాత్ర పోషించాయి. బాలాకోట్ వైమానిక దాడుల సమయంలో అప్పటి వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ ఈ యుద్ధ విమానాన్నే నడిపిన విషయం తెలిసిందే. అదే సమయంలో ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ మిగ్–21 సేవలు అందించాయని అధికార వర్గాలు తెలిపాయి. మిగ్–21ని రష్యా నుంచి భారత్ తీసుకొచ్చింది. ప్రభుత్వం 874 మిగ్–21లను కొనుగోలు చేసింది. ప్రపంచంలోని దాదాపు అరవై దేశాలు తమ ఫ్లీట్‌లో మిగ్–21 యుద్ధ విమానాలను చేర్చుకున్నాయి. ఇటీవల కాలంలో మిగ్–21 విమానాలు కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ విమానాలను వెనక్కి తీసుకోవాలనే చర్చ మొదలైంది. భారత వైమానిక దళంలో మిగ్–21 చాలా సుదీర్ఘకాలం పాటు సేవలందించిందని, 1965 నుంచి ప్రతి సైనిక ఆపరేషన్‌లో పాల్గొందని ఎయిర్‌ఫోర్స్ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్‌లో ఛండీగఢ్‌లో జరిగే కార్యక్రమంలో వైమానిక దళం బైసన్ మిగ్–21 విమానాలకు వీడ్కోలు పలుకనున్నది. ఈ కార్యక్రమానికి సీనియర్ వైమానిక దళ అధికారులు హాజరవుతారని సంబంధిత వర్గాలు వివరించాయి.

## రాఖీ పూలు పూసిన చెట్టు



జనగామ జిల్లా నివాస్ న్యూస్ జూలై 22

దేవరుప్పుల మన భూమి పైన కొన్ని లక్షల రకాల చెట్లు ఉన్నాయి, ఇందులో భాగంగా రాఖీ చెట్టు కలదని నిరూపించారు. రాకీ పండుగకు ముందుగా వారం రోజుల ముందు రాఖీ చెట్టు రాఖీ పువ్వు పూసింది. ఈ సంఘటన పెద్దమడూరు ఆర్ఎంపీ డాక్టర్ ప్రభాకర్ ఇంటి వద్ద కొద్ది రోజుల క్రితం నాటిన ఈ రాఖీ చెట్టు రాఖీ పువ్వులు పూసింది, ఈ రాఖీ పువ్వులు నిజంగా రాఖీ లాగానే ఉన్నాయి కదా, వాటిని చూడడానికి గ్రామస్తులు విచ్చేసి ఆనందోత్సాహంగా వెళుతున్నారు.

## రేపే ఈ డి విచారణ సమయం కావాలంటున్న రానా!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 22

బెట్టింగ్ యాప్స్ కేసులో ఈనెల 23న సినీ నటుడు దగ్గుబాటి రానా ఈడీ విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే, రేపు షూటింగ్ ఉన్నందున విచారణకు హాజరు కాలేనని, సమయం కావాలని రానా ఈడీని కోరినట్లు తెలుస్తోంది. నటులు ప్రకాష్ రాజ్ జూలై 30న, విజయ్ దేవరకొండ ఆగస్టు 6న, మంచు లక్ష్మీ ఆగస్టు 13న ఈడీ విచారణకు హాజరుకానున్నారు.

## ఎస్ఐఆర్‌పై దద్దరిల్లిన పార్లమెంట్




నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ బ్యూరో : బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాల నేతలు మంగళవారం పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. సభ ప్రారంభానికి ముందు పార్లమెంట్ మకర ద్వారం వద్ద 'ఇండియా బ్లాక్' నేతలు ప్లకార్డులు చేబూని ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్ఐఆర్ వెనుక ప్రభుత్వ ఉద్దేశమేమిటో వివరించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎస్పి నేత అఖిలేష్ యాదవ్, సిపిఎం ఎంపిలు జాన్ బ్రిట్టాస్, రాధాకృష్ణన్, డిఎంకె నేతలు కనిమొళి, టిఆర్ బాలు, ఎ.రాజా, ఆర్‌జెడి ఎంపిలు మీసా భారతి, మనోజ్ కుమార్ ఝా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష ఎంపిలు మాట్లాడుతూ, బీహార్‌లో అధికారం కోసం కేంద్రంలోని బిజెపి సర్కార్ అనైతిక పద్ధతులను అనుసరిస్తోందని, అందుకే ఎస్ఐఆర్‌ను తీసుకువచ్చిందని విమర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం తెచ్చిన ఎస్ఐఆర్ సరైనదే అయితే, లోక్‌సభ ఎన్నికల ముందు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. దేశంలో నియంతృత్వ పాలన సాగుతోందన్నారు. బిజెపికి ఓటు వేసే వారిని ఈ ఓటర్ల జాబితాలో ఉంచి, వ్యతిరేకంగా ఉన్న వారిని జాబితా నుంచి తొలగించేందుకు ఈ కుట్ర అని విమర్శించారు.

## దుక్కి దున్నిన ఎస్ఐ.



జనగామ జిల్లా నివాస్ న్యూస్ జులై 22

పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో రెండో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న లింగారెడ్డి తనలో ఉన్న రైతును బయటకు తీసి ఉద్యోగ నిర్వహణలో గూడూరు వెళ్లి పాలకుర్తి పోలీస్ స్టేషన్కు తిరిగి వెళుతున్న క్రమంలో మార్గ మధ్యలో ఒక రైతు తన పత్తి చేనులో ఎద్దులతో అరక దున్నడం చూసి ఉద్యోగం రాకముందు తాను కూడా ఒక రైతుని అని, నేను కూడా వ్యవసాయం చేశాను అని, రైతు దుక్కి దున్నడం చూసి నాలో ఉత్సాహం వచ్చి గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఎద్దులతో పత్తి చేనులో దుక్కి దున్నారు. ఈ సంఘటన చూసిన ఆ రైతు ఎస్ఐ లింగారెడ్డి చలక దున్నడం చూసి మీకు కూడా ఈ ఇలాంటి పనులు వస్తాయా సార్ అని ఎస్సై లింగారెడ్డిని మెచ్చుకున్నారు..

## ట్రాఫిక్ సమస్యకు వినూత్న పరిష్కారం




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 22

హైదరాబాద్ రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికిహా ప్రత్యామ్నాయ విధానాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. హెచ్ఎండీఏ పరిధిలోని యూనిఫైడ్ మెట్రోపాలిటిన్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ(ఉమ్టా) దీనిపై ఇప్పటికే అధ్యయనం చేపట్టింది.హా ప్రధానంగా విదేశాల్లో పలు నగరాల్లో వినియోగంలో ఉన్న పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్(పీఆర్టీ) విధానం కొన్ని మార్గాల్లో ప్రజా రవాణాకు అనువుగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. చిన్న పాడ్స్(బాక్సులు)లా ఉండే వీటిలో 4-6 మంది కూర్చుని లగేజీతో పాటు ప్రయాణించవచ్చు. డ్రైవర్ రహితంగా పూర్తి ఆటోమేటిక్‌గా బ్యాటరీతో నడుస్తాయి. వాయు కాలుష్యానికి ఆస్కారం లేదు.హా రోజుకు 2లక్షల మంది వరకు వీటి ద్వారా దగ్గరి ప్రాంతాలకు చేర్చవచ్చు

## గాజాలో మారణహోమం ఆగాల్సిందే



నివాస్ న్యూస్ ప్రతినిధి

గాజా : గాజాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఆపాల్సిందేనని బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్, యూరోపియన్ యూనియన్ సహా 28 దేశాలు స్పష్టం చేశాయి. తాగునీరు, ఆహారం కోసం సహాయ కేంద్రాల వద్ద బారులు తీరిన చిన్నారులు సహా అమాయక ప్రజలను అమానుషంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు అవి ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. గాజాలోని ప్రజలకు అత్యవసర మానవతా సాయాన్ని అందించేందుకు ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ నిరాకరించడం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నాయి. సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసిన దేశాలలో బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్, ఆస్ట్రేలియా, ఇటలీ, కెనడా, స్పెయిన్, స్వీడన్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, ఆస్ట్రియా, బెల్జియం, సైప్రస్, డెన్మార్క్, ఎస్టోనియా, ఫిన్లాండ్, గ్రీస్, ఐస్లాండ్, ఐర్లాండ్, లాట్వియా, లిథువేనియా, లగ్జంబర్గ్, మాల్టా, నార్వే, పోలాండ్, పోర్చుగల్, స్లొవేనియా విదేశాంగ మంత్రులు ఉన్నారు. ఇటీవలి కాలంలో సాయం కోసం వేచి ఉన్న 800 మంది పాలస్తీనియన్లు ఇజ్రాయిల్ దాడులలో ప్రాణాలు కోల్పోవడం భయానకంగా ఉన్నదని వారు వ్యాఖ్యానించారు. 'బాధితులకు సాయం అందించే పేరిట ఇజ్రాయిల్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం చాలా ప్రమాదకరమైనది. ఇది అస్థిరతను పెంచుతోంది. ప్రజల గౌరవాన్ని హరిస్తోంది. ప్రజలకు అత్యవసర మానవతా సాయం అందకుండా నిరోధించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇజ్రాయిల్ అంతర్జాతీయ మానవతా చట్టాలను గౌరవించి వాటికి అనుగుణంగా వ్యవహరించాలి' అని ఆ ప్రకటన కోరింది. సంయుక్త ప్రకటనపై జర్మనీ సంతకం చేయకపోవడం గమనార్హం. గాజాలో మానవతాసాయాన్ని అనుమతించాలని ఇజ్రాయిల్‌ను కోరామని, కాల్పుల విరమణకు, మధ్య ప్రాచ్యంలో శాంతి స్థాపన కోసం రాజకీయ పరిష్కారానికి తాము మద్దతు ఇస్తామని జర్మనీ విదేశాంగ మంత్రి జొహాన్ వాడేఫల్ చెప్పారు.

## ముగిసిన టీటీడీ పాలకమండలి సమావేశం కీలక నిర్ణయాలు ఇవిగో!

### నేడు తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ బోర్డు సమావేశం
### మీడియాకు వివరాలు తెలిపిన టీటీడీ ఛైర్మన్, ఈవో
### భక్తుల రద్దీ దృష్ట్యా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం
### ఒంటిమిట్ట రామాలయంలో అన్న ప్రసాదాల కోసం రూ.4.35 కోట్లు
### 142 మంది కాంట్రాక్టు డ్రైవర్ల క్రమబద్ధీకరణ




తిరుమల నివాస్ న్యూస్ జూలై 22

ఇవాళ తిరుమలలోని అన్నమయ్య భవన్ లో టీటీడీ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశం ముగిసిన అనంతరం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు మీడియాతో మాట్లాడారు. టీటీడీ బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు. తిరుమలలో అన్ని కార్యాలయాలు ఒకే సముదాయంలో ఉండేలా అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ నిర్మాణం తిరుమలలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం ఈ కాంప్లెక్స్ నిర్మాణం సాధ్యాసాధ్యాలను అంచనా వేసేందుకు కమిటీ ఏర్పాటు అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాల ద్వారా తిరుమల కొండపైకి వచ్చే వారి కోసం మెరుగైన వసతులు టీటీడీలో 142 మంది కాంట్రాక్టు డ్రైవర్ల క్రమబద్ధీకరణ. ఫైలు ప్రభుత్వ ఆమోదం కోసం పంపాలని నిర్ణయం ఒంటిమిట్ట రామాలయంలో అన్నప్రసాదాల కోసం రూ.4.35 కోట్లు కేటాయింపు కొత్తగా 700 వేదపారాయణదారులు ఉద్యోగాల కల్పన ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన ప్రాంతాల్లో మూడు కేటగిరీల్లో భజన మందిరాల నిర్మాణం కోసం శ్రీవాణి ట్రస్ట్ నిధుల విడుదల 320 ఆలయాలకు ఉచితంగా మైక్ సెట్ల అందజేత దేవాదాయ శాఖ సిఫారసుతో 600 మందికి నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి తిరుమలలో భక్తులు వేచి ఉండేందుకు తగిన నిర్మాణాల కోసం కన్సల్టెన్సీ నియామకం శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధికి కన్సల్టెన్సీ నియామకం

## ములుగు జిల్లాలో పేరుకే గొప్ప యూనివర్సిటీ ఏర్పాటు..!

### కాని అవసరమయ్యే కోర్సులే లేవు!

### ములుగు గిరిజన యూనివర్సిటీ - ఆశలపై నీళ్లు చల్లుతున్న కేంద్ర ప్రభుత్వం..!

### చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

ములుగు జిల్లా ప్రతినిధి - నివాస్ న్యూస్ జూలై 22 :వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించబడిన "సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ" ఇప్పుడు కేవలం ఒక డిగ్రీ కళాశాలగా మారిపోయిందన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్.

"యూనివర్సిటీ ఏర్పాటు చేశారా?

లేక గిరిజనులను మోసం చేసే మరో కళాశాల ఓపెన్ చేశారా?"

అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

పేరు 'యూనివర్సిటీ' పని మాత్రం 'డిగ్రీ కళాశాల' స్థాయి!

ఈ యూనివర్సిటీలో....!

ఒకే ఒక డిగ్రీ కోర్సు మాత్రమే అందుబాటులో ఉంది.

ఇంజినీరింగ్, పారామెడికల్, నర్సింగ్, ఫార్మసీ వంటి వృత్తి విద్యా కోర్సుల జాడ లేదు.

వేలాది గిరిజన విద్యార్థుల కలలు కాలిపోయే పరిస్థితి ఏర్పడింది.

"ఇది యూనివర్సిటీ కాదు - మోసం చేసే ముసుగు!"

అని చుంచు కుమార్ తీవ్ర విమర్శలు చేశారు.

ఎందుకు గిరిజనులపై ఈ చిన్న చూపు?

"వీరు చదవలేరా? లేక ప్రభుత్వం వారిని చదవనీయదలుచుకుందా?"

"గిరిజన విద్యార్థుల కలలను ఈ విధంగా
చూర్ణం చేయడమేంటీ?"

అని ప్రశ్నించారు.

ఈ వాఖ్యలు నేడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో గిరిజన యువతలో ఆవేదన రేకెత్తిస్తున్నాయి.

బీజేపీకి బహిరంగ సవాల్ - నిజమైన విద్యా
విధానం చూపండి!

"మీ చిత్తశుద్ధికి ఇదే పరీక్ష!"

"వెంటనే వృత్తి విద్యా కోర్సులు ప్రారంభించండి.
లేదంటే - ప్రజలు దీన్ని మరో మోసంగా భావిస్తారు!"

చిత్తశుద్ధి ఉన్న పాలకులు ఈ పరిస్థితిని తక్షణమే
మార్చాలి అని డిమాండ్ చేస్తున్నారు చుంచు కుమార్.

వేమన పద్యం - వాస్తవిక పరిస్థితికి శబ్దాత్మక రూపం

"విద్య లేనివాడు విచక్షణ తెలియని మూఢుడు
మేధలేనివాడు మానవుడు కాదురా
వృత్తి విద్యలు లేక, వేద విద్యలు లేక
విద్యలేని రాజ్యం వికలాంగమౌతురా!"

ఈ పద్యాన్ని గుర్తు చేస్తూ:

"వాస్తవిక విద్య లేకుండా యూనివర్సిటీ
నిర్వహించడం అంటే
భవిష్యత్తుకే బారిన పడినట్లు!"

అని చుంచు కుమార్ అన్నారు.

తక్షణ డిమాండ్లు - ఈ కోర్సులు ప్రారంభించాలి!



1. ఇంజినీరింగ్
2. ఫార్మసీ
3. నర్సింగ్
4. అలైడ్ హెల్త్ సైన్స్
5. పారామెడికల్
6. వృత్తి విద్య
7. ఫ్యాషన్ డిజైన్ - ఇతర టెక్నికల్ కోర్సులు

కోర్సులు లేని యూనివర్సిటీ...! గా
మారిపోతుంది!" - చుంచు కుమార్

కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన ప్రశ్నలు

వృత్తి విద్యా కోర్సులు ఎందుకు ప్రారంభించలేదు?
కొత్త యూనివర్సిటీని పాత డిగ్రీ కోర్సులతో నడపడం
ఎవరి నిర్ణయం?
గిరిజన విద్యార్థుల నమ్మకాన్ని ఎందుకు వంచిస్తున్నారు?

"మోదీజీ... గిరిజనులకు స్వర్ణయుగం అన్నారు.
ఇదేనా స్వర్ణయుగం?
లేక వారికి చీకటిని కానుకగా ఇచ్చే పాలనమా?"

ప్రజా ధర్మం గళమెత్తుతోంది - గిరిజన విద్యకు
న్యాయం కావాలి!

"ఇది తెలంగాణ సమస్య మాత్రమే కాదు.
దేశవ్యాప్తంగా ఉన్న వెనుకబడిన విద్యార్థుల ఆశలకు
నిలిచిన పరీక్ష!"

"ప్రతి బాధిత విద్యార్థి గళమెత్తాలి.
ప్రతిష్ఠ లేదు కాని ఆశలు చంపే
యూనివర్సిటీని ప్రశ్నించాలి!"

"ఇప్పుడు స్పందించకపోతే- చరిత్రలో మీరు
మోసపూరిత పాలకులుగా నిలిచిపోతారు!"

"యూనివర్సిటీకి ప్రాణం కలిగించాలి - వృత్తి విద్యతో!"

"ఇది పోరాటం కాదు - ఇది భవిష్యత్ కోసం
ప్రజా ఉద్యమం..!"

## గడ్డి మందు తాగి యువకుడు ఆత్మహత్య

నివాస్ న్యూస్ ప్రతినిధి



ఆనందపురం(విశాఖ) : గడ్డి మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆనందపురం మండలంలోని బంటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గొర్లి శంకర్రావు (30) అనే యువకుడు గడ్డి మందు తాగి అస్వస్థతకు లోనయ్యాడు. దీంతో అతన్ని కుటుంబ సభ్యులు విశాఖపట్నంలోని కొమ్మాది గాయత్రి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఐదు రోజులుగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న ఆనందపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కొండమీది రాజన్ బాబు కుటుంబానికి అండగా ఉంటాం మంత్రి కొండా సురేఖ మురళీ

## కొండమీది అనంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు







**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 22**

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 40 వ డివిజన్ ఉర్సు బొడ్రాయి ప్రాంతానికి చెందిన కన్నతల్లి ఫౌండేషన్ కన్నతల్లి వృద్ధాశ్రమం ( చైర్మన్) కొండ మీది రాజన్ బాబు వారి తల్లి కొండమీది అనంతమ్మ గురువారం రోజున మరణించిన వార్త తెలుసుకొని మంగళవారం రోజు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతం లో వారి నివాస గృహానికి చేరుకొని కొండమీది అనంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులైన కన్నతల్లి ఫౌండేషన్, మరియు వృద్ధాశ్రమం కొండమీది రాజన్ బాబు మరియు కొండమీది రమేష్ బాబు మీకు కొండా కుటుంబం అండగా ఉంటుందని చెప్పారు రాష్ట్ర దేవాదాయ పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ. అన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబ నేపథ్యం స్థితిగతులు ఆర్థిక స్థితి అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత తనపై ఉన్నదని మరణించిన వారి కుటుంబానికి అండగా ఉంటామని తూర్పు నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు, ప్రజలకు సమస్య వచ్చిన ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ వరంగల్ తూర్పు కార్పొరేటర్లు పోశాల పద్మ స్వామి మాజీ కార్పొరేటర్లు బత్తిని వసుంధర బత్తిని అఖిల్ కేడల పద్మ జనార్ధన్ నాగపూరి వెంకటేశ్వర్లు సిద్ధం రాము కాంగ్రెస్ నాయకులు కేడల జనార్ధన్ మంతెన సునీత నగర మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న నాగపురి సంజయ్ బాబు దాసి రాందేవ్ కోడూరు బిక్షపతి నాగపురి బొందయ్య పోశాల మల్లేశం దాసరి సుధాకర్ జడల శ్రీనివాస్ ఎలగొండ రవి పసునూరి రమేష్ బైరగోని మనోహర్ ఓంకార్ బత్తిని నవీన్ చందు తాళ్ల పెళ్లి సంధ్య కొండమీది రమేష్ బాబు రాముల సదానందం తదితరులు పాల్గొన్నారు స్థానికులు పాల్గొన్నారు.

# కావలిలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు

## దిగ్విజయంగా 4వ క్లస్టర్ లో పూర్తి చేసుకున్న సుపరిపాలనలో ముందడుగు డోర్ టు డోర్ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి తో భారీ కేకులు కట్ చేయించిన క్లస్టర్ ఇంచార్జిలు





నెల్లూరు **నివాస్ న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో ముందడుగు డోర్ టు డోర్ కార్యక్రమం సోమవారంతో 4వ క్లస్టరీ లో స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సూచనలతో దిగ్విజయంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ కండ్లగుంట మధుబాబు నాయుడు క్లస్టర్ కో ఇంచార్జి హజరత్ వార్డు ఇన్చార్జి లు, బూతు ఇన్చార్జులు పార్టీ నాయకులు మంగళవారం భారీ కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేకులు కట్ చేసి పంచిపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తమ సూచనలతో అప్పజెప్పిన కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వర్తించిన ఇన్చార్జి లకు, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.. ఇంకా ప్రతి క్లస్టరీలో కూడా శరవేగంగా సుపరిపాలన తొలిగెడుకు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఇన్చార్జిలు నాయకులు చేస్తున్నారన్నారు... రాష్ట్రం లోటు బడ్జెట్ లో చెప్పిన మాట ప్రకారం టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం కి ఏ ఇంటికి వెళ్లినా కూడా ప్రజలు ఎంతో ఆదరిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసిపి అరాచక పాలన నుంచి బయటపడి ప్రజలు ఈరోజు శ్రీరాముని పాలనలో ఆనందంగా ఉన్నారన్నారు. త్వరలోనే మరికొన్ని చెప్పని పథకాలను కూడా టిడిపి ప్రభుత్వం అమలు చేయబోతున్నారని చెప్పారు.. కావలి నియోజకవర్గం లో నిరంతరం ప్రజలతోనే ఉంటూ వారికి ఏ సమస్య వచ్చినా తక్షణమే పరిష్కరిస్తున్నా మన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలోనే కోట్ల రూపాయలతోటి సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, డ్రైనేజీ లు, కాలువలు నిర్మించడం జరుగుతుందన్నారు. కొన్నిచోట్ల రోడ్లు మరమ్మతులు పూర్తి చేసి ప్రారంభించడం జరిగిందన్నారు.. మరి కొన్నిచోట్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అది కూడా త్వరలోనే ప్రారంభం చేస్తామని తెలిపారు. ఇప్పుడు ప్రజలు ఎంతో సంతోషంగా ప్రయాణం చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించబోతుందన్నారు.. గత వైసిపి ప్రభుత్వం ప్రజాధనాన్ని కొల్లగొట్టి దోచుకుంటే కూటమి ప్రభుత్వం సంపదను సృష్టించుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,టిడిపి సీనియర్ నాయకులు 4వ క్లస్టర్ ఇంచార్జ్ కండ్లగుంట మధుబాబు నాయుడు, కావాలి 19వ వార్డు ఇంచార్జ్ ఏగూరి చంద్రశేఖర్,క్లస్టర్ కో ఇంచార్జ్ షేక్ హజరత్,గంగినేని వెంకటేశ్వర్లు,శానం హరి,కుందుర్తి కిరణ్, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు,అభిమానులు భారీగా పాల్గొన్నారు..

# పలుచోట్ల పొలం పిలుస్తోంది




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కాళ్ల : ఈ ఖరీఫ్ సీజన్లో వరిపంటలోని సమగ్ర సస్యరక్షణపై జాగ్రత్తలు, ఎరువుల వాడకం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.రమేష్నాయుడు సూచించారు. మంగళవారం సీసలి, కాళ్ల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఒ పి.రమేష్నాయుడు రైతులను ఉద్ధేశించి మాట్లాడుతూ జీవ ఎరువులు ఎంతో కీలకమని, వాతావరణ కాలుష్యం అరికట్టవచ్చు, వాతావరణంలోని, నేలలోని మొక్కలకు అందుబాటులోలేని పోషకాలను సులభంగా లభ్యమయ్యేటట్లు చేస్తాయన్నారు. విటమిన్లు, హార్మోన్లను అందించి మొక్కలకు ఆరోగ్యం పెరుగుదలలో దోహదపడతాయన్నారు. జీవ ఎరువులు మొదటిసారి వాడేటప్పుడు సంబంధిత శాస్త్రవేత్తలను, వ్యవసాయాధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ మిశ్రమ జీవ ఎరువులు కావలసినవారు ఈ ఫోన్ నంబర్లు 8331056511, 9440933366, 9717580195 సంప్రదించాలన్నారు.

నరసాపురం: పంట కాల్వలకు నీరు రావడంతో పాటు వర్షాలు పడుతున్నందున్న రైతులు త్వరితగతిన నారుముడులు వేసుకోవాలని వ్యవసాయాధికారి జ్యోషిలా అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మణేశ్వరం, సారవ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. సాగు ఆలస్యం చేయడం వల్ల ప్రకృతి వైపరీత్యాలకు పంట దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలలో ఎఇఒ.లక్ష్మీనారాయణ, సర్పంచి కైలా సతీష్, దుర్గాప్రసాద్, ఆంజనేయులు, మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఉండి: ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు వంటి వాటి వల్ల కలిగిన పంట నష్టం నుంచి రైతులను రక్షించడానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఉపయోగపడుతుందని మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలంలోని చిలుకూరులో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ఆవశ్యకతను వివరించారు. రైతులంతా కచ్చితంగా పంటల బీమా చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు పాల్గొన్నారు.

గణపవరం : మండలంలో రైతులు పంటల బీమా చేయించుకోవాలని తాడేపల్లిగూడెం ఎడిఎ గంగాధర్ అన్నారు. మంగళవారం కాశిపాడులో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఆర్ఎస్కె ఇన్ఛార్జి పాల నాగేంద్ర, చింతా చరన్, నక్కా మహేష్, సముద్రపు తరుణ్ పాల్గొన్నారు.

ముగ్గురు విద్యార్థినులతో ప్లస్-2 విద్యాబోధన

గత ప్రభుత్వం చివరి సంవత్సరాలలో అట్టహాసంగా మండలానికి చెందిన ఒకటి లేదా రెండు జిల్లా పరిషత్ హై స్కూల్స్లో టెన్త్ అనంతర ఇంటర్మీడియట్ విద్యను ప్లస్-2గా ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుత విద్యా సంవత్సరం స్థానిక మండల కేంద్రం లోని పెనుమంట్ర జిల్లా పరిషత్ హై స్కూల్లోని ప్లస్-2 ముగ్గురు విద్యార్థినులు, నలుగురు అధ్యాపకులతో సాగుతూ ప్రభుత్వ రంగంలో విద్యాప్రగతి ఎలావుందో తేటతెల్లం చేస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం తరగతిలో ఒక్కరూ చేరకపోవడం విశేషం. ప్రస్తుతం ఉన్న ముగ్గురు విద్యార్థినులు ఇంటర్మీడియట్(ఎంపిసి) ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఇందులో ఇద్దరు మండలంలోని మల్లిపూడి గ్రామం నుండి, ఒకరు పెనుమంట్ర గరువు నుండి వస్తున్నారు. వీరికోసం ఉన్న నలుగురు అధ్యాపకుల్లో ఒకరు ఇంగ్లీష్, ఫిజిక్స్ చెబుతుండగా మిగిలిన ముగ్గురు మ్యాథ్స్, తెలుగు, కెమిస్ట్రీ భోదిస్తున్నారని, ఇంగ్లీష్ లెక్చరర్ పడాల సువర్ణ గౌరి రిటైర్ అయ్యాక, ఆ పోస్ట్లో నియామకం జరగాలని హెచ్ఎం లింగం శారద తెలిపారు. మంగళవారం తరగతులకు ముగ్గురిలో ఇద్దరు హాజరు కాగా, వారు శ్రద్ధగా చదువులో నిమగం అవడం కనిపించింది.

ముద్దాయికి పది సంవత్సరాల జైలు శిక్ష, జరిమాన

పెనుగొండ : నేరం రుజువుకావడంతో ముద్దాయికి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించినట్లు పెనుగొండ ఎస్ఐ గంగాధరరావు తెలిపారు. మంగళవారం ఆయన వివరాలు వెల్లడించారు. మండలంలోని వెంకటరామపురం గ్రామానికి చెందిన అంజూరి ప్రసన్న కుమార్ అదే గ్రామానికి చెందిన యువతని పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి ఆమెను మోసం చేసి చివరకు నిరాకరించడంతో యువతికి అప్పట్లో 2021 డిసెంబర్ 22వ తేదీన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అప్పుడు ఎస్ఐ కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో ముద్దాయికి ఏలూరు అదనపు జిల్లా జడ్జి పది సంవత్సరాలు జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.రామాంజనేయులు వాదనలు వినిపించినట్లు పెనుగొండ ఎస్ఐ గంగాధర్ రావు, సిఐ తిమ్మరాజు తెలిపారు.

# రామాయపట్నం పోర్టు పై రాజ్యసభలో ప్రశ్నించిన బీద మస్తాన్ రావు యాదవ్

**రామాయపట్నం పోర్టు పనుల పురోగతిపై వివరణ కోరిన ఎంపీ**

**వాణిజ్య కార్యకలాపాల ప్రారంభం ఎప్పుడు?**

**పనుల పురోగతి 67.11 శాతం**

**వాణిజ్య కార్యకలాపాలు 2026 ఏప్రిల్ 24న ప్రారంభం**

**పూర్తి సామర్థ్యం 2045-46 నాటికి లక్ష్యంగా**



కావలి **నివాస్ న్యూస్ ప్రతినిధి** 2025 జూలై 22న రాజ్యసభలో బీద మస్తాన్ రావు యాదవ్ రామాయపట్నం పోర్టు అభివృద్ధిపై అనేక ప్రశ్నలతో సమగ్ర సమాచారం కోరారు. వాటిలో ముఖ్యంగా ప్రాజెక్టు పురోగతి ఎంత?, వాణిజ్య కార్యకలాపాలు ఎప్పుడు ప్రారంభమవుతాయి మరియు పూర్తి సామర్థ్యం ఎప్పటికి సాధ్యమవుతుంది అని వివరణ కోరారు. పోర్ట్స్, షిప్పింగ్ మరియు వాటర్వేస్ల మంత్రివర్యులు సర్బానంద సోనోవాల్ సమాధానమిస్తూ, రామాయపట్నం పోర్టు ఒక నాన్-మెజర్ పోర్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలనలో ఉందని తెలిపారు. జూన్ 2025 నాటికి ప్రాజెక్టు పనుల పురోగతి 67.11 శాతం కాగా, రూ.4922 కోట్ల ప్రాజెక్టు వ్యయంలో ఇప్పటివరకు రూ.2302 కోట్లు ఖర్చు అయినట్టు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కేంద్ర ఆర్థిక సహాయం లేకుండానే కొనసాగుతున్నదని స్పష్టం చేశారు. వాణిజ్య కార్యకలాపాలు 2026 ఏప్రిల్ 24న ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రాథమిక దశలో సామర్థ్యం 34.04 మిలియన్ మెట్రిక్ టన్నులు కాగా, 2045-46 నాటికి ఇది 138.54కి చేరేలా ప్రణాళిక రూపొందించబడిందని చెప్పారు. అంశంపై స్పష్టమైన సమాచారం అందించిన మంత్రివర్యులు సర్బానంద సోనోవాల్ కి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మచ్చలేని మహానాయకుడు అచ్యుతానందన్ : వి.శ్రీనివాసరావు




విజయవాడ **నివాస్ న్యూస్ ప్రతినిధి** సామాన్య కార్మికుడి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం వ్యవస్థాపకుల్లో ఒకరైన వి.ఎస్. అచ్యుతానందన్ మచ్చలేని రాజకీయ ఆణిముత్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. కేరళ మాజీ సిఎం వి.ఎస్.అచ్యుతానందన్ సంతాపసభ మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. వివిఎస్ చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఒక నిముషం మౌనం పాటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎనిమిది దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో వివిఎస్ మచ్చలేని, ఆదర్శ రాజకీయ నాయకుడని అన్నారు. 1964లో సిపిఎం ఏర్పడిన సమయంలో ఉన్న 32 మంది నాయకుల్లో అచ్యుతానందన్ ఒకరని, అందరూ చనిపోగా ఆయనే చివరి వారని పేర్కొన్నారు. ఇప్పుడు పార్టీ బాధ్యత కొత్తతరంపై పడిందని, వివిఎస్ స్ఫూర్తితో ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. 17 సంవత్సరాల యువకుడిగా ఉన్న సమయంలో పున్నప్రాయలార్ పోరాటంలో పాల్గొని పోలీసు నిర్బంధాన్ని ఎదుర్కొన్నారని తెలిపారు. దేశంలో ఆయన రాజకీయ ఆణిముత్యమని ఆయన పేర్కొన్నారు. పోరాట నాయకుడిగా, ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా అన్ని రకాల బాధ్యతలను నీతి నిజాయితీతో నిర్వహించారని, నిరాడంబర జీవితం గడిపారని వి.శ్రీనివాసరావు వివరించారు. యువతకు ఆయన స్ఫూర్తని అని అన్నారు. ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న విధానాలతో నేటి యువతలో అసంతృప్తి వస్తోందని, సమాజాన్ని మార్చాలనుకున్న వారెవరైనా కమ్యూనిస్టుల వైపు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# విశాఖ రేంజ్ పరిధిలో మావోయిస్టుల ప్రభావం సన్నగిల్లింది : విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఎంవీపి కాలనీ (విశాఖ) : ఉత్తరాంధ్ర జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం దాదాపుగా సన్నగిల్లిందని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. గడిచిన ఐదేళ్లతో పోల్చి చూస్తే ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. గిరిజనుల సహకారంతో దట్టమైన ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న గంజాయి సాగు, అక్రమ రవాణాను గణనీయంగా అరికట్టామని గోపీనాథ్ స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన విశాఖపట్నం క్రైమ్ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం ఉదయం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ %ా%. మీడియా, పోలీసు వ్యవస్థలు రెండు సమాంతరంగా, సమన్వయంతో పనిచేయడం వలన సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. గంజాయి నిర్మూలనకు.. సమాజాన్ని చైతన్యం చేసే అంశాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరంహొనూతనంగా ఎన్నికైన విశాఖపట్నం క్రైమ్ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్య వర్గ సభ్యులను డిఐజి అభినందించారు అసోసియేషన్ అధ్యక్షుడు దాడి రవికుమార్ అసోసియేషన్ కార్యకలాపాలు గురించి డీఐజీకి వివరించారు. గత కొన్నేళ్లుగా నగరంలోని క్రైమ్ రిపోర్టర్ లు పోలీసు శాఖ తో కలిసి ఎంతో నిబద్ధతతో, సమన్వయంతో పని చేస్తున్న విషయాన్ని డిఐజి కి వివరించారు.

# "కన్న తల్లి కన్నీటిలో.. కలియుగపు కొడుకుల కరుణ రహిత జీవితం!"

## ("విపత్కాల మానవతకు – ఒక ఆధ్యాత్మిక శంఖనాదం కావలసిన సమయం ఇది")

హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ జులై 22:
"తల్లి కన్నీరు తుడవని కొడుకు – తాను నిస్సారమైన నీడ అని తెలుసుకోలేడా?"
తల్లిని దేవతలా భావించే భరతదేశ సంస్కృతిలో
ఆ దేవతనే పాతాళంలో పడేసే స్థాయికి మనిషి దిగజారిన
యుగమిది – కలియుగం!
మానవత్వం దరిదాపులకూ కనిపించని సమాజంలో
ప్రేగు బంధాలు కూడా వ్యాపార ఒప్పందాల్లా మారిపోయాయి.
తల్లిని రోడ్డుపై – మనిషిని మృగమన్నా ఎప్పుడో మనమో మరిచిపోయాం!
తల్లి చేతివెంట నడవాల్సిన కొడుకు,
ఆమె కడుపున సద్దులా పడేసి
అన్నం పెట్టకుండా, కన్నీటి తడిలో వదిలేస్తున్నాడు.
అతడు మానవుడు కాదేమో ?
లేదా మానవతను మరిచిపోయిన కాలపు బంధువా?
"తల్లి దీవెనలు వింటే దారి నడవుతుంది
కాని తల్లి ధిక్కారమైతే – దశే తలకిందులౌతుంది!"
ధనమే ధర్మమై, బంధమే భారం అయిన దుస్థితి!
ఈ కాలంలో వింత దృశ్యాలు సామాన్యం:
భూమిపైన తండ్రిని కోర్టులోకి లాగే కొడుకు
అన్నదమ్ముల మధ్య ఆస్తి కోసం విడిపోని వేదనలు
భార్యాభర్తల మధ్య ప్రేమను తాకట్టు పెట్టిన ఆధునిక పద్ధతులు
"బంధం లేకపోతే బతుకు కటకటలే
భావం లేకపోతే చదువు వ్యర్థమే!"
చుంచు కుమార్ ప్రజా పిలుపు – మానవత కోసం ఒక నూతన మార్గం
ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ ప్రభుత్వానికి
ఒక గంభీర విజ్ఞప్తి చేశారు:
"తల్లిదండ్రులను వదిలేసే సంస్కృతికి ప్రత్యామ్నాయమే
ఆధ్యాత్మిక కేంద్రాలు, మానవతా వికాస వేదికలు!"
ఈ కేంద్రాలు ఏవో మతాలవు, ప్రతాలగాదు
ఇవి సమాజపు మలినత తొలగించే, మనసులను మేలుకొలిపే ఉపాసనా స్థలాలు.
ఆధ్యాత్మిక కేంద్రాల్లో ఉండాల్సిన మూలపునాది:
భక్తి, భావన కలిసిన బోధనలు
మనో వికాసాన్ని పెంపొందించే అధ్యయన వాతావరణం
బంధాల విలువను చాటి చెప్పే ప్రయోగాత్మక కార్యక్రమాలు
వృద్ధులను ఆత్మీయంగా చూడడం నేర్పే శిక్షణ శిబిరాలు
"తల్లి నిను మోసింది –
నీవేమో ఆమెను మోసం చేస్తున్నావ్,
ఇది కర్మ కాదు – అధర్మం!"
చాగంటి కోటేశ్వరరావు వంటి మేధావుల మార్గదర్శకత్వం అవసరం
ఆధ్యాత్మికత అంటే మతాచారమే కాదు,
జీవితానికి అర్థం ఇచ్చే స్ఫూర్తి.
ఆ స్ఫూర్తిని చాగంటి గారు చెప్పినట్టుగా:
"ఆమెలో దేవతను చూడు, నీలో మనిషిని కనుగొను!"
ఇది రాజకీయ అంశం కాదు – ప్రజా తత్వ మార్గదర్శనం
ఈ అంశాన్ని రాజకీయ కోణంలో చూడకూడదు.
ఇది ఒక తల్లి కన్నీటి పిలుపు,
ఒక తండ్రి వదిలిపెట్టిన చేతివేళ్లు,
ఒక పంచభూతాలన్నిటిని తల్లిదండ్రుల్లాంటి ఆదర్శాలకే సమర్పించాల్సిన
సమయ సంకేతం.
వేమన పదాల స్ఫూర్తితో
"తల్లి సేవ నీవెరుగని విద్యార్థి
ఎంత చదువినా ఆ వాస్తవం నీవిది!"
"వెండి బంగారం కలసినా విలువ లేదు
తల్లి ఒక్క పాదమున నిలిచిన మట్టుకి సాటిలేదు!"
ప్రభుత్వానికి ప్రజల విజ్ఞప్తి:
భవనాలకు బడ్జెట్ పెట్టే ముందు
బంధాలకూ ఓ బల్కం కేటాయించండి!



తల్లిదండ్రులు బతికే ఉన్నప్పుడే
ప్రేమించే విధానం నేర్పించే కేంద్రాలు నిర్మించండి!

1. "తల్లి కన్నీటి తీరం – కలియుగపు కరుణ కలుషిత ప్రపంచం!"
2. "మానవత్వానికి మిగిలిందేమైనా? – రోడ్డుపై అమ్మ, రక్తంలో ఎడారేనా?"
3. "ప్రేమ పోయిన బంధాలు – మానవతకు సంజీవని కావాల్సిన కాలం!"

# ఇక చాలు..!



జీవితం చిన్నది – కానీ మనిషి కోపం, అహంకారం మాత్రం పరిమితి లేనివి!

అసూయ, ద్వేషం, హింస – ఇవన్నీ మానవత్వానికి ముప్పే !

మనసు మారాలి – సమాజం మారాలి!

ఈ భూమిపై ఎవరు శాశ్వతంగా ఉండరన్న సత్యం తెలిసినప్పటికీ, కొందరు బతుకుతున్నంత కాలం అసూయ, అహంకారం, కోపం, ద్వేషం, పగలే జీవితంగా మలుచుకుంటున్నారు. జీవితానికి గ్యారంటీ లేదు – మరణమే నిజమైన గ్యారంటీ అనే వాస్తవాన్ని అర్థం చేసుకోక, కోటలు కట్టే ఆత్మగర్వం, నిందలు వేయించే స్వార్థం, చంపుకునే స్థాయికి తీసుకెళ్లే కక్షలు పెరిగిపోతున్నాయి.

ఒకరిపై ఒకరే ఎందుకు?

ప్రస్తుతం మనుషుల మధ్య నమ్మకాలు పాతలైపోయాయి. బంధాలు వ్యాపారాల్లా మారాయి. స్నేహాలు స్వార్థపు వేదికలయ్యాయి. చిన్న తప్పు జరిగినా – శత్రుత్వపు మంటలు రెగుతున్నాయి.

ఈ విషాన్ని త్రాగుతూ మానవత్వాన్ని కోల్పోతున్నవారి పట్ల ప్రజాధర్మం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ స్పందిస్తూ మోటుగా చెప్పారు:

"ఇలాగే కొనసాగితే – మనుషుల మధ్య బంధాలన్నీ తెగిపోతాయి. ప్రేమకన్నా పైసే మిగిలిపోతుంది. మనిషి జీవిత ప్రయోజనాన్ని మరచి, ధనం, భూమి, అధికారాల కోసమే పోరాటం చేస్తున్నాడు. ఇది మానవతా విలువలకు విరుద్ధం."

ఆధ్యాత్మికతే మార్గం – మనసుల మార్పుకు మందు

కుమార్ సూచించినది స్పష్టంగా ఇది – ఈ సమస్యల నుంచి బయటపడాలంటే, మానవుడు ఒక ఆధ్యాత్మిక దిశలో ఆలోచించాలి. ప్రకృతిపై, పరమాత్మపై నమ్మకం పెరగాలి. మనుషుల్లోని హింసను, అసూయను మానవతా బీజాలతో మార్చాల్సిన అవసరం ఉందన్నారు.

"రాక్షస గుణాలు ఉన్నవారు కూడా దేవతలుగా మారారు – మారే మార్గం ఆధ్యాత్మికతే."

ఉదాహరణలు ఆలోచించాల్సిందే:

వాల్మీకి – ఒక కుపథ మార్గంలో ఉన్న గజదొంగ, కానీ ఆత్మజ్ఞానం పొందిన తరువాత "రామాయణం" లాంటి మహాగ్రంథాన్ని రాశాడు. మనిషి మారగలడు – ఈ వాస్తవానికి నిదర్శనం!

వేమన – చిన్న వయస్సులో ఎన్నో తప్పుడు మార్గాల్లో నడిచిన వ్యక్తి, కానీ దేవుని తత్వాన్ని తెలుసుకున్న తరువాత సమాజాన్ని మేలుపర్చే వందల శతకాల రచయిత అయ్యాడు.

గౌతమ బుద్ధుడు – రాజసంస్థలు వదిలేసి, బోధి చెట్టు క్రింద జ్ఞానం పొందిన మానవతావాది.

మానవత్వానికి తాళం వేసి

వెళ్ళిపోయే ముందు మూడు అడుగుల భూమే మిగులుతుందన్న సత్యాన్ని మరిచి, అసూయ, ద్వేషాలతో మనిషి మరొక మనిషిని ముట్టుకుంటే – అది మనిషి తత్వానికే అవమానం. మనిషి ప్రకృతి విరుద్ధంగా ప్రవర్తించడం ప్రారంభించాడంటే – ప్రకృతే తిరగదీస్తుంది.

"ఒకరిపై ఒక దేశం కాదు – ఒకరిపై ఒక దయ ఉండాలి!"

"ప్రేమ లేకుంటే – జీవితం లేనట్లే!"

ప్రజాధర్మం పార్టీ చైతన్య హెచ్చరిక

కుమార్ సూచించినట్లుగా, ఇలాంటి హింసాత్మక, అసూయతో నిండిన సమాజానికి ప్రత్యామ్నాయ మార్గం సాంస్కృతిక పునరుజ్జీవనమే. ప్రతి ఒక్కరూ ఆత్మనిరీక్షణ చేసుకుని-జీవిత లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలి. జీవిత సత్యం ఇదే:జీవితంలో మనిషి కాదు – మానవత్వమే మిగలాలి."తీవ్రమైన అసూయ, మితిమీరిన అహంకారం – ఇవన్నీ మానవ శరీరాన్ని రాక్షసత్వానికి బలిచేస్తాయి. ప్రేమతో పంచుకునే జీవితంఉంటే-మానవుడే దేవుడవుతాడు!"ఇది ప్రజలకుఒకహెచ్చరిక కాదు-హృదయానికి హిత బోధ!



# శాటిలైట్ సర్వేతో సాగు వివరాలు

అమరావతి:నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రంలో ఏ సర్వే నంబరు భూమిలో ఏ పంటలు పండిస్తున్నారనే వివరాలు శాటిలైట్ సర్వేతో సేకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో వ్యవసాయ శాఖపై మంగళవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. పంటల ప్రణాళిక, ఉత్పత్తులకు విలువ జోడింపు, రైతులకు సహకారం అందించేందుకు ఏఐ చాట్ బోట్ వినియోగం తదితర అంశాలపై ఈ సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం భలభద్రాపురంలో చేపట్టిన శాటిలైట్ సర్వేతో సమగ్ర సమాచారం వెల్లడైందన్నారు. రీ సర్వే అనంతరం రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన చేసి వ్యవసాయ రికార్డులు నవీకరించాలని ఆదేశించారు. 'ఇ-పంట'తో అర్హులను గుర్తించాలని, రాష్ట్రంలో ప్రతి రైతుకు 'అన్నదాతా..సుఖీభవ' పథకంలో ఆర్థిక సాయం అందాలని సిఎం సూచించారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు, త్వరలో సాగునీటి సంఘాలతో వర్చువల్ సమావేశం సైతం నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల వినియోగం అవసరానికి మించి జరుగుతోందని, ఈ కారణంతో భూ సారం తగ్గిపోతోందని సిఎం అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రకృతి సేద్యం దిశగా రైతులను ప్రోత్సహించాలన్నారు. ఆర్గానిక్, బయోఫెర్టిలైజర్ల వినియోగంపై అవగాహన పెంచాలని కోరారు. ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్ విధానం అమల్లోకి తీసుకురావాలని సూచించారు. క్యాన్సర్ కారక కలుపు మందులపై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు కేసులు అధికంగా ఉన్న చోట్ల గుర్తించాలని సూచించారు. ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇస్తే అధిక డిమాండ్ ఉంటుందన్నారు. ఇందుకు టాటా సంస్థతో త్వరలో ఒప్పందం చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు. దేశీయంగా డిమాండ్ లేని ఉత్పత్తులను సర్టిఫికేషన్‌తో విదేశాలకు ఎగుమతి చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు

ఆగస్టు 20లోగా హెచ్‌డి బర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి

హెచ్‌డి బర్లీ పొగాకు కొనుగోళ్ల ప్రక్రియ ఆగస్టు 20వ తేదీ నాటికి పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మార్క్‌ఫెడ్ నుంచి రెండు విడతల్లో బకాయిలు చెల్లించాలన్నారు. రైతుల నుంచి పంటలను కొనుగోళ్లు జరపని సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 16.17 లక్షల హెక్టార్లలో ప్రస్తుతం సూక్ష్మ సేద్యం జరుగుతుందని, దీనిని మరింత విస్తరించా లన్నారు. గుంటూరు ప్రాంతానికి సాగర్ కుడి కాల్వ నుంచి సాగునీరందించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు



పాటించే ఆక్వా రైతులకే సబ్సిడీ విద్యుత్ అందించే అంశాన్ని పరిశీలించాలన్నారు.